'ముంతాజ్' అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలి.. తిరుపతి (భవానీనగర్): తిరిగే, తుడా, పంచాయతీ నోటీసులు లెక్క చేయకుండా చేపడుతున్న ముంతాజ్ హోటల్ అక్రమ నిర్మాణాలు తక్షణమే కూల్చివేయాలని ఆంధ్రప్రదేశ్ పాడి పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానాయుడు సరస్వతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడారు.

హెచ్చరిక

ఇందు మూలముగా యావత్తు ప్రజాసికానికి తెలియజేయడం ఏమనగా, మా కక్షిదారుడు అయిన **ఎస్. భాదర్ భాషా, 10వ అదనపు జిల్లా జడ్జి కోర్టుయందు O.S. 77/2024 అను దావా ఇ.మునిరత్నం నాయుడు వగైరాల పయిన రూ.5,21,89,182/-** (అక్షరాలా ఐదు కోట్ల ఇరవై ఒక్క లక్షల ఎనభై తొమ్మిది వేల నూట ఎనభై రెండు రూపాయలు మాత్రమే) తిరిగి పొందుటకు గాను దావా వేసియున్నారు. సదరు దావా యందు **I.A.No. 257/2024** అను పిటీషన్ వేసి, క్రింద కనపరచిన షెడ్యూల్ దాఖలా ఆస్తి **ఎ. 1.03½** సెంట్లు భూమిని జప్తు చేయమని కోరడం అయినది. కావున సదరు **ఇ. మునిరత్నం నాయుడు** వగైరాలతో క్రింద కనపరచిన షెడ్యూల్ ఆస్తి నిమిత్తం ఎటువంటి లావాదేవీలు జరిపిన చెల్లనేరవు మరియు అట్టి వారిపై మా కక్షిదారుడు తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు భాధ్యులు అవుదురు.

షెడ్యూలు : తిరుపతి జిల్లా, తిరుపతి, చంద్రగిరి ఉపజిల్లా, తిరుపతి రూరల్ మండలం, చెర్లోపల్లి గ్రామ పంచాయతి మరియు గ్రామ లెక్కదాఖలా 54, **S.No.224**, ప్రస్తుత ఆన్‌లైన్ **S.No.224/B** మొత్తం విస్తీర్ణం **ఎ.1.03½** సెంట్లులో వేయబడిన ప్లాట్ నెం.లు 1 నుండి 12 వరకు ఇందుకు హద్దులు. **తూర్పు :** రోడ్డు, **పడమర :** ఎ. చెంచయ్య వగైరాలు అమ్మిన భూమి, **దక్షిణం :** ఇ. ఆంజనేయుల నాయుడు వగైరాల భూమి, **ఉత్తరం :** ఇ. నర్సేనాలబల్‌లో మిగిలిన భూమి.

ప్లాటు కొలతలు : ప్లాట్ నెం. 1) 34.33 , 2) 35.41, 3) 36.28, 4) 30, 5) 46.77, 6) 48.54, 7) 50.20, 8) 51.66, 9) 52.70, 10) 53.125, 11) 54.58, 12) 93.75 మొత్తం విస్తీర్ణం : 587.345 అంకణాలు.

షెడ్యూలు బి : అయిటెమ్ నెం.1 : తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం, పుదివట్ల గ్రామలెక్కదాఖల, చంద్రగిరి **SRO**, ఎ. 0.43 సెంట్లు, **S.No.** 171/1, **అయిటెమ్ నెం.2 :** తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం, పుదివట్ల గ్రామ లెక్కదాఖల, చంద్రగిరి **SRO**, ఎ. 1.45 సెంట్లు, **S.No.** 517/బి, **అయిటెమ్ నెం.3 :** తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం, పుదివట్ల గ్రామ లెక్కదాఖల, చంద్రగిరి **SRO**, ఎ. 0.52 సెంటు, **S.No.** 543/2.

ఇట్లు : **జి.శ్రీనివాసులు గౌడ్, జి.జ్యోత్స్న,**
న్యాయవాదులు, తిరుపతి. **సెల్ : 99669 88228**

కనుల పండువగా రథోత్సవం

● అంబరాన్నంటిన అమ్మవారి బ్రహ్మోత్సవాలు

తిరుచానూరు, న్యూస్‌టుడే: భక్తజన సందోహం నడుమ బ్రహ్మోత్సవాలు అంబరాన్నంటుతున్నాయి. తిరుమాడ వీధులు మిరుమిట్లు గొలుపుతున్న వేళ శ్రీహరి దేవేరి కొలువుదీరిన బ్రహ్మరథం కదులుతుంటే అమ్మవారి సామీప్యతలో మార్మోగాయి. శ్రీపద్మావతి అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఎనిమిదో రోజు గురువారం ఉదయం రథోత్సవం ఆత్యంత వైభవంగా సాగింది. ముందుగా ముత్యపు కవచం అలంకరణతో సర్వాలంకార శోభితురాలైన అమ్మవారిని రథ మండపానికి తీసుకొచ్చి బ్రహ్మరథంపై కొలువుదీర్చారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు లాగేందుకు పోటీపడ్డారు. రెండు గంటలపాటు తిరువీధులో రథోత్సవం ఆద్యంతం నేత్రపర్వంగా సాగింది. తితిదే ఈవో శ్యామలరావు, జేఈవో వీరబ్రహ్మం, డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఎస్‌ఈ సత్యనారాయణ, అర్చకులు బాబుస్వామి తదితరులు పాల్గొన్నారు.

అశ్వవాహనంపై కొలువుదీరిన శ్రీపద్మావతీ అమ్మవారు

తితిదే ఈవో శ్యామలరావుకు పట్టువస్త్రాలు అందజేస్తున్న చైర్మన్ బీఆర్ నాయుడు

అశ్వ వాహనంపై..

బ్రహ్మోత్సవాల్లో బాగంగా రాత్రి అశ్వ వాహన సేవ జరిగింది. అమ్మవారు మహారాణి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తిరుమాడ వీధుల్లో వాహన సేవ నయనానందకరంగా సాగింది. అంతకుముందు తితిదే చైర్మన్ బీఆర్ నాయుడు పట్టువస్త్రాలు సమర్పించారు. ఆశ్వవాహన సేవతో ఎనిమిది రోజులుగా జరుగుతున్న వాహన సేవలు ముగిశాయి.

నేడు చక్రస్నానం

పద్మసరోవరంలో శుక్రవారం మధ్యాహ్నం 12.15 నుంచి 12.20 గంటల మధ్య చక్రస్నానం నిర్వహించనున్నారు.

నేడు పంచమీ తీర్థం

అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాల్లో బాగంగా జరిగే చివరి ఘట్టం పంచమీ తీర్థానికి తితిదే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. శుక్రవారం మధ్యాహ్నం పద్మ సరోవరంలో జరిగే ఈ వేడుకలో తొక్కిసలాట జరగకుండా భక్తులను గేట్-4 ద్వారా ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూలైన్ నుంచి అనుమతించాలని నిర్ణయించింది. ఇందుకోసం పోలీసు స్పెషల్ సమీపంలోని ప్రైమరీ బస్టాండ్, ఘంటంత విగ్రహం కూడలి నుంచి ప్రత్యేక ప్రవేశ ద్వారాలు ఏర్పాటు చేశారు. సరోవరంలోకి వెళ్లే ప్రదేశమైన ఈ క్యూలైన్ ద్వారానే చక్రతీర్థాలు అందించాలని తెలిపారు. ఉదయం 11 గంటల తర్వాత మాత్రమే భక్తులను సరోవరంలోకి అనుమతించనున్నట్లు అధికారులు తెలిపారు. వాహనాలను తితిదే సూచించిన ప్రదేశాల్లో పార్కింగ్ చేయాలి.

ఆభరణాలతో రావొద్దు.. పద్మసరోవరంలో పుణ్యస్నానాలు చేసే భక్తులు చరవాణులు, బంగారు ఆభరణాలు ధరించి రావడ్డని తిరుచానూరు సీఐ సునీల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. స్నానాల సమయంలో ముంచు, చెనుక ఉన్న వారితో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



నారావారిపల్లె ప్రగతికి ప్రత్యేక కార్యాచరణ

తిరుపతి (వ్యవసాయం), చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు స్వగ్రామం నారావారిపల్లెను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు, ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక గురువారం జిల్లాస్థాయి అధికారుల బృందం ప్రారంభించింది. కందులవారిపల్లె పంచాయతీ పరిధిలోని నారావారిపల్లెతోపాటు బీమవరం, చిన్న రామాపురం గ్రామాల్లో శాఖల వారీగా చేపట్టబోయే అభివృద్ధి, గ్రామస్థులకు అందించాల్సిన సహాయ సహకారాలపై అధ్యయనం చేసే ప్రణాళిక లాంచనంగా ప్రారంభించారు. ఐదుకోనల జిల్లా పంచాయతి అధికారి సుశీలాదేవి ప్రత్యేకాధికారిగా నియమించారు. ఆమె ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ జిలకర అధికారి ప్రసాదరావు, పశుసంవర్ధకశాఖ అధికారి దశరథరామి రెడ్డి, పశుసంవర్ధకశాఖ అధికారి రవికుమార్, మత్స్యశాఖ డీడీ నాగరాజు, డీఆర్‌డీఓ డీడీ శోభన్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఉపాధి కల్పన అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రజలతో చర్చించారు. వారం రోజుల్లో విభాగాల వారీగా ప్రత్యామతి తయారు చేసి ప్రజల అవసరాలు గుర్తించనున్నారు. ఇబేవల నారావారిపల్లె వచ్చిన చంద్రబాబును స్థానిక రైతులు కలిసి పలు సమస్యలు నివేదించారు. ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ చేర్చేందుకు ఆయా శాఖలు విడివిడిగా కార్యాచరణ రూపొందిస్తాయని ప్రత్యేకాధికారి సుశీలాదేవి తెలిపారు.

తిరుమలలో అన్యమత వస్తువుల విక్రయంపై ఫిర్యాదు

తిరుమల: స్థానిక కీఓస్క్ ఎదురుగా ఉన్న ఓ దుకాణంలో హైదరాబాద్‌కు చెందిన శ్రీధర్ కొన్న కడియంపై అన్యమత చిహ్నాలు ఉండటంతో తితిదే చైర్మన్ బీఆర్ నాయుడికి గురువారం సాయంత్రం ఫిర్యాదు చేశారు. దీటుపనిచేసుకుంది. సృందించిన చైర్మన్ చర్యలు తీసుకోవాలిగిందిగా తితిదే దెబెన్యూ అధికారులను ఆదేశించారు. దుకాణాన్ని సీజ్‌చేసే అంశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు.

పది మంది ఆర్టీసీ సహాయకుల తొలగింపు

చిత్తూరు(వైద్య విభాగం): ఉమ్మడి చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న పది మంది ఆర్టీసీ సహాయకులను తొలగిస్తూ డీఎంహెచ్‌వో ప్రభావతిదేవి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. 2019లో ఉమ్మడి జిల్లాలో కాంట్రాక్టు పద్ధతిన మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్(ఎంపీహెచ్‌ఎ)లను ఎంపిక చేశారు. నకిలీ పత్రాలతో చేరిన వారందరినీ తొలగిస్తున్నారు.

రోడ్డు దాటేలోగా ప్రాణాలు గాల్లో..

● వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి మృతి
● తీవ్రంగా గాయపడిన డిప్లొమా విద్యార్థిని



రవి (ప్రాతచిత్రం)

చంద్రగిరి, పాకాల, వరాల, న్యూస్‌టుడే: పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై గురువారం వేర్వేరుగా జరిగిన ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందగా ఓ డిప్లొమా విద్యార్థిని ప్రాణాలతో పోరాడుతోంది. పోలీసుల సమాచారం మేరకు.. చంద్రగిరి మండల పరిధిలోని కాళికాపల్లి సమీపంలోని హెరిటేజ్ వంతెన వద్ద వాహనం దీకొనడంతో వాహనాన్ని నిలిపిన కార్మికుడు రవి(47) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మృతుని జేబులో లభించిన ఫొటో ఆధారంగా గుర్తించారు. కొంతకాలంగా ఇతను స్థానికంగా ఉంటూ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నారు. * రాయలపురం పంచాయతీ వెంకటంపేట సమీపంలోని నాగాలచమ్మకుడి ప్రాంతంలోని బ్రిడ్జిపై గుర్తుతెలియని వాహనం దీకొనడంతో గుర్తుతెలియని (40)వ్యక్తి మృతి చెందాడు. మృతుడి హేలాను ఎస్సై వైద్యశాలకాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిత తెలిపారు.

నార్ల్‌లో శిక్షణకు హాజరవుతూ.. గాదంకి పరిధిలో రాడర్ కేంద్రం (నార్ల్) వద్ద మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో అన్నమయ్య జిల్లా కలికిరికి సమీపంలోని చెక్కిరిబాండ్రపల్లికి చెందిన వి.లహరి తీవ్రంగా గాయపడింది. తిరుపతిలోని పద్మావతి కళాశాలలో డిప్లొమా చదువుతూ నార్ల్‌లో ఇంటర్న్‌షిప్ చేస్తోంది. పాకాల నుంచి స్నేహితురాలితో వెళ్లిన ఆమె నార్ల్ వద్ద దిగి రోడ్డు దాటుతుండగా అదే మార్గంలో వేగంగా వచ్చిన కారు బలంగా దీకొనడంతో తలకు గాయాలయ్యాయి. అపస్మారక స్థితికి చేరడంతో బాధితురాలిని 108లో రుయాకు తరలించారు.



అపస్మారక స్థితిలో విద్యార్థిని లహరి

వెనుక నుంచి వాహనం ఢీకొని.. వరాల మండలం చుక్కావారిపల్లి క్రాస్ వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలుగుండ్లపల్లి హరిజనవాడకు చెందిన అత్త (51) అక్కడికక్కడే మృతిచెందగా.. సురేష్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల కథనం మేరకు ఇద్దరూ ద్విచక్ర వాహనపై వరాల నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొంది. ఆత్త వాహనం నుంచి కిందపడిపోవడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచాయి. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు.

ఆచార్య చెంగయ్యపై ఉన్నత విద్యామండలికి నివేదిక

తిరుపతి (ఎస్వీయూ): ఎస్వీయూ ఇంజినీరింగ్ కళాశాలలో అన్యమత ప్రచారానికి సంబంధించి ఆచార్య చెంగయ్యపై వచ్చిన ఆరోపణలపై కమిటీ విచారణ నివేదికను గురువారం వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్‌కు అందజేసింది. దీనిపై రిజిస్ట్రార్ భూపతి నాయుడు మాట్లాడుతూ విచారణలో ఆచార్య చెంగయ్య తన తప్పు అంగీకరించారని తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు తదుపరి చర్యలుంటాయన్నారు.

గంజాయి సరఫరాదారులపై పీడీ యాక్టు

● 32 కిలోల గంజాయి స్వాధీనం.. 17 మంది అరెస్టు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: గంజాయి అక్రమ రవాణా.. విక్రయదారులపై పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని ఎస్పీ సుబ్బరాయుడు హెచ్చరించారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న 17 మందిని అరెస్టు చేసి వారి నుంచి 32 కిలోల గంజాయి, నాలుగు చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం డీపీఓలో నిర్వహించిన సమావేశంలో నిందితులను ప్రవేశపెట్టి.. స్వాధీనం చేసుకున్న గంజాయిని ప్రదర్శించారు. అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తితో కలిసి ఎస్పీ మాట్లాడారు. గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలు సోదాలు చేస్తున్నాయని వివరించారు. కేసు చేదనలో ప్రతిభ కనబరిచిన సీఐలు గోపి, వెంకటేష్, రవినాయక్, తిమ్మయ్య, ఎస్సైలు శంకరకోర్డి, సిబ్బంది హేమావతి, శంకరయ్య, ప్రసాద్, బాలకృష్ణ, గంగాధరం, భరత్, హరీష్, నాగభూషణం, బాబు, నరేష్, ప్రవీణ్‌లను ఆయన అభినందించారు.

అనధికార హాకర్‌లపై కొరడా

తిరుమల: వైకాపా హయాంలో తిరుమలలో అక్రమంగా ఏర్పాటు చేసిన అనధికార దుకాణాలు, హాకర్ లైసెన్సులపై తితిదే అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు.

తితిదే చైర్మన్ బీఆర్ నాయుడు స్వయంగా స్థానిక పరామర్శాన్ని అతిథిగృహం వద్ద రోడ్డును ఆక్రమించిన వారి హాకర్ లైసెన్సులను పరిశీలించి అక్కడికక్కడే తొలగింపునకు ఆదేశాలు ఇవ్వడంతో ఆ ప్రాంతంలో ప్రస్తుతం భక్తుల రాకపోకలకు ఇబ్బందులు తొలగాయి. గురువారం షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న డీఎంఓ రోడ్డు పైన ఉన్న ఆక్రమణ దుకాణాలు హాకర్ లైసెన్సులను పరిశీలించి తొలగించారు. అధికారులు

104FM Tirupati | 104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మ్యూన్డాస్	ఉ॥ 7 - ఉ॥ 11
సువ్వి నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9000180635

కెనరా బ్యాంక్ Canara Bank (గతంలో సిండికేట్ బ్యాంక్) | సిండికేట్ Syndicate
స్పెషలిజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్
కెబిసి ఆర్డీ, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సీ రోడ్డు, వాణీ నగర్, తిరుపతి, తిరుపతి-517501. ✆ 7990626759

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సిక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన కెనరా బ్యాంక్ నారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తము లాభపుష్టినుండుకు కెనరా బ్యాంక్ అధికారిచే నిర్వహించబడిన స్థిరాస్తులను విక్రయము చేయుటకు సెక్యూర్డ్ క్రెడిటరుకు తనఖాపెట్టినట్లు దీనిని దగుల చేయబడిన స్థిరాస్తులను తేది 23.12.2024 న "ఎక్కడ ఏలా ఉన్నదో" "ఆక్కడ ఇలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అనే ప్రాతిపదికన విక్రయంచబడునని యావన్మంది ప్రజాబాహాటికి మరియు ముఖ్యంగా దగుల తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 23-12-2024, సా॥ 10.30 గం.ల నుండి సా॥ 11.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషమ్మల న్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. ఏఎస్‌టెక్ అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet.com) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు లేదా ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 20.12.2024, సా॥ 4.00 గం.ల లోపుగా పాండుపరిచి జమచేయుట.

1	ఋణగ్రహీత(లు): శ్రీ కె సుబ్రహ్మణ్య హోటల్స్ HSC నెం. 18384, జమీందార్ రోడ్డు, పద్మావతి ఎనక్లేవ్, నూకాధారపేట, ఆంధ్రప్రదేశ్-524121, కు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్లు: (1). శ్రీ మాదుగుల రమణయ్య, తండ్రి: లేట్ పేరయ్య, మాదాపేటయ్య నగర్, సిఐబి లభేసు నివసిస్తున్న, జమీందార్ రోడ్డు, నూకాధారపేట టౌన్ & మండలం, ఎన్‌టిఆర్‌జిల్లా నెల్లూరు జిల్లా-524121. (2). శ్రీ మాదుగుల బాలకృష్ణ, తండ్రి: రమణయ్య, మదాపేటయ్య నగర్, సిఐబి లభేసు ప్రక్కన, జమీందార్ రోడ్డు, నూకాధారపేట టౌన్ & మండలం, ఎన్‌టిఆర్‌జిల్లా నెల్లూరు జిల్లా-524121 మరియు (3). శ్రీమతి మాదుగుల అన్నపూర్ణ, భర్త: రమణయ్య, మదాపేటయ్య నగర్, సిఐబి లభేసు నివసిస్తున్న, జమీందార్ రోడ్డు, నూకాధారపేట టౌన్ & మండలం, ఎన్‌టిఆర్‌జిల్లా నెల్లూరు జిల్లా-524121. **బకాయి మొత్తం: రూ.5,26,46,445.03/-** తేది 30.11.2024 నాటికి + తేది 01.12.2024 నుండి చర్యంత తమయిన వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు. **స్థిరాస్తుల వివరాలు** (ప్రదాయ ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు): తిరుపతి జిల్లా-524121, నూకాధారపేట మున్సిపాలిటీ, పట్టణపరిధిలోని గ్రామం, సేమలపేట్ సర్వే నెం.42-3, పట్టా నెం.88, సేమిల్ డి.నెం. 4-280, అన్నపూర్ణ నగర్ లేఔట్‌లో నందు ప్లాట్‌నెం.36,37,38, ఎడి. బాలకృష్ణ, ఎడి. అన్నపూర్ణమ్మ మరియు ఎడి. రమణయ్య సేమలగల **మొత్తం 1045 చదరపుఅడుగుల సైట్ స్థలం 5 అంతస్తుల కమర్షియల్ హోటల్ బిల్డింగ్ వాస్తవ స్థితిలో విరాయి 32,391 చదరపు గజ "హోటల్ హెచ్చార్జ్ ఎమ్.కె. గ్రాండ్". పాదులు:** తూర్పు: ప్లాట్‌నెం. 35లోని ఖాళీ స్థలము, పడమర: జాతీయ రహదారి (ఎన్‌హెచ్-5), ఉత్తరం: ఎన్‌హెచ్-5 రోడ్డుకు కలుపుకుని వదలవలసిన పడమర దిక్కుగానున్న 40 అ॥ తీ-అప్పుడే రోడ్డు, దక్షిణం: కె. సుబ్బారావు యాజమాని ఆస్తులకు తీ-అప్పుడే ప్రూరోగ్ గోడ. గమనిక: హోటల్‌లోని కొంత భాగం పేర్కొన్న స్థలానికి ఎదురుగా ఉన్నది. వివరములు కొరకు అధికృత అధికారిని సంప్రదించండి.	రిజర్వు ధర: రూ.3,46,50,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 34,65,000/-
2	ఋణగ్రహీత(లు): శ్రీ కె సుబ్రహ్మణ్యం, తండ్రి: లేట్ కె వెంగయ్య, ప్లాట్ నెం. 101, శ్రీ లక్ష్మి టవర్స్, ప్లాట్ నెం. 82 & 83, సర్వే నెం.502, పేరూరు గ్రామ అకౌంట్, టీచర్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్, నందనగర్, తిరుపతి-517501 మరియు హామీదారు: శ్రీమతి కంచగారుల సుగుణ, భర్త: శ్రీ కె సుబ్రహ్మణ్యం, డి.నెం. 10-437, క్రాంతినగర్, జీకేకోన, తిరుపతి-517501 **బకాయి మొత్తం:** తేది 30.11.2024 నాటికి రూ. 40,46,541.70 + తేది 01.12.2024 నుండి చర్యంత తమయిన వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు. **స్థిరాస్తుల వివరాలు** (ప్రదాయ ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు): ఎ-షెడ్యూలు: చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, తిరుపతి రెడీగంటం సబ్-డిస్ట్రిక్ట్, తిరుపతి రూరల్ మండలం, నెం.59, పేరూరు గ్రామ అకౌంట్, "శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ" వారి "టీచర్స్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ" లే-అవుట్ పేరుతో, నందనగర్, సర్వే నెం.502, ప్లాట్ నెం. 82 & 83 నందు **11495.97 చదరపు లేదా 1277.33 చదరపు లేదా 319.33 అంకణములు. పాదులు:** తూర్పు: ప్లాట్ నెం.81, పడమర: ఎన్ శ్రీనివాసులు కెంచిన ప్లాట్ నెం. 84, ఉత్తరం: 33 అడుగుల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 21, 22 & ఎన్. శోభలకు: తూర్పు-పడమర: ఉత్తరంవైపుగా 102.1 అడుగు లేదా 31.2 మీటరు, తూర్పు-పడమర: పడమరవైపుగా 118.14 అడుగు లేదా 36.01 మీటరు, ఉత్తరం-దక్షిణం: తూర్పువైపుగా 82.83 అడుగు లేదా 25.1 మీటరు, ఉత్తరం-దక్షిణం: పడమరవైపుగా 98.42 అడుగు లేదా 30.01 మీటరు, **విస్తీర్ణం: 11495.97 చదరపు లేదా 1277.33 చదరపు లేదా 319.33 అంకణములు. బి-షెడ్యూలు:** పైన తెలిపిన మొత్తం 1277.33 చదరపుఅడుగుల విస్తీర్ణంలో "శ్రీ లక్ష్మి టవర్స్ అలియాస్ శ్రీ లక్ష్మి నారాయణ టవర్స్" అపార్టుమెంట్‌లోని అవిభాజ్యత పాలా భూమి **25.04** చదరపుఅడుగు, కొలతలు, జామర్ విరియాలు మొదలగు వాటిలోని అన్ని ఉమ్మడియిని హక్కులుతో, **సి-షెడ్యూలు:** శ్రీ లక్ష్మి టవర్స్ అలియాస్ శ్రీ లక్ష్మి నారాయణ టవర్స్" సేవలతో గల కరెంటువుల్ అపార్టుమెంట్, **13** అంతస్తులోని జామర్ విరియాల కలుపుకొని నిర్మాణపు విరియాల **1147** చదరపుఅడుగుల కలిగిన ప్లాట్ నెం.101. **పాదులు:** తూర్పు: జాగ్రత్తాకాశం, పడమర: జాగ్రత్తాకాశం & ప్లాట్ నెం.102, ఉత్తరం: జాగ్రత్తాకాశం, దక్షిణం: ఉమ్మడి వరండా.	రిజర్వు ధర: రూ. 14,00,000/-	ధరావత్తు సొమ్ము: రూ. 1,40,000/-
3	ఋణగ్రహీత(లు): (1). మెసర్స్ ఆంధ్రా ప్రైడ్ ప్రొడక్షన్ పాలక్కుర్ల మేనేజింగ్ పార్టనర్లు: శ్రీ బి. రమణయ్య, 2వ పార్టనర్: పి. కుమారస్వామి, డి.నెం. 10-14-580, తిరుపతి-517501 (లోన్ అకౌంట్ 31719200000032, 31719200000034, 31711400000238). (2). M/s ఆంధ్రా ప్రైడ్ ఇన్ ప్రొడ్యుసర్: శ్రీ బి లక్ష్మి రమణయ్య, డి.నెం.19-4-121 సి1/2, ఎయిర్ బైపాస్ రోడ్డు, తిరుపతి, పిన్‌కోడ్:-517501 (లోన్ అకౌంట్31719190000398 నోటిదారు). (3). శ్రీ పి.వి.రమణ, డి.నెం. 18-1-30, కాంతినగర్, కొత్తపాలెం, తిరుపతి (అంధ్రా ప్రైడ్ ఇన్ అకౌంట్ నోటిదారు), (3) శ్రీ పి. జి రాజేష్కుమార్, ప్లాట్ నెం. 301, అంజి-3, సాయి గార్డెన్స్, కొత్తపాలెం ప్రైవేట్ పార్కింగ్ మెయిన్ రోడ్డు, పడగడి, వెంకటాలం-560067, కర్ణాటక రాష్ట్రం (లోన్ అకౌంట్ అంధ్రా ప్రైడ్ ఇన్ అకౌంట్31719910000391నకు నోటిదారు). (4) శ్రీ మిజి రాజమల్లయ్యగారు, తండ్రి: మిజి పుట్టప్పయ్యగారు, హౌస్ నెం. 3/74, వార్డు నెం-1, రోడ్డునెంబర్ 5వ, పడమరదారి-517503 (అంధ్రాప్రైడ్ ఇన్ అకౌంట్31719190000391నకు నోటిదారు). (5). శ్రీ పి. మోహన్ రావు, తండ్రి: పి. అప్పన్నా రావుగారు, 3-19, పిట్టా వీధి, పిలంగనూరు-517503 (అంధ్రాప్రైడ్ ఇన్ అకౌంట్ 31719910000391నకు నోటిదారు). **బకాయి మొత్తం:** తేది 30.11.2024 నాటికి డా. 10,40,09,203.38/- + తేది 01.12.2024 నుండి చర్యంత తమయిన వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు. **స్థిరాస్తుల వివరాలు** (ప్రదాయ ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు): ఆంధ్రప్రదేశ్, రాష్ట్రం జిల్లా, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, తిరుపతి, రిధి & రిధి కాలనీ, పిరియా నెం.29, వార్డు నెం.13, టౌన్ నెం. 10-14-576, టి.పి.నెం. 3181 & 3184 నందు **మొత్తం 1175.02 చదరపుఅడుగుల బిల్డప్ ఏరియా కలిగిన 247.46** చదరపుగజాల పాలా భూమి అందలి సెల్లార్ తో కలుపుకుని 2 అంతస్తుల కలిగిన కమర్షియల్ బిల్డింగ్ లోపలి **35%** భాగ పార్కింగ్ విరియా కలిగిన కమర్షియల్ స్టోర్స్/షాప్స్ మొత్తం నిర్మాణపు విరియా: **సైట్ ప్లాన్ నెం. 001:** ప్లాట్ ఏరియా: 625 చదరపు యొక్క 1650 చదరపుగజాలు, నిర్మాణపు ఏరియా: 1031 చదరపు యొక్క 2062 అంకణాలు, అవిభాజ్యపు పాలా భూమి: 45 చదరపు. మున్సిపల్ డి.నెం. 10-14-575/001 భాగం, పాదులు: తూర్పు: పలలో రోడ్డు దాగారు, పడమర: సరిచెయ్య గోడ మరియు పార్కింగ్ ఏరియా, ఉత్తరం: సరిచెయ్య గోడ, దక్షిణం: సరిచెయ్య గోడ, **మొత్తం అంకణ్ణ, పాపు నెం. 308,** కార్పెట్ ఏరియా: 350 చదరపుఅడుగులు, నిర్మాణపు ఏరియా: 437 చదరపుగజాలు, అవిభాజ్యపు పాలా భూమి: 11.75 చదరపుగజాలు, మున్సిపల్ డి.నెం. 10-14-575/308, పాదులు: తూర్పు: పాపు నెం. 307 గోడ, పడమర: పాపు నెం. 309 గోడ, ఉత్తరం: దారూల మరియు పరంధా, దక్